మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

నేటి నుంచి నీలం మధు ముదిరాజ్ పాదయాత్ర

పటాన్‌చెరు,అక్టోబర్ 15,ప్రభాతవార్త: నేటి నుండి గుమ్మడిదల మండలం కొత్తపల్లి గ్రామం నుండి ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపకులు నీలం మధుముదిరాజ్ పాదయాత్రను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి గడపకు వెళ్లి ప్రజల ఆశీర్వాదం తీసుకుంటానన్నారు. నాలుగు సంవత్సరాలుగా పేదలకు సహాయ సహకారాలు అందిస్తు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఒక బీసీ బిడ్డనైనా తనను అధికార బీఆర్ఎస్ పార్టీ తనకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వ కుండా అవమానించిందన్నారు. అయినప్పటికి నియోజవర్గంలో బీసీ, ఎస్సీ,ఎస్టీ మైనార్టీతో పాటు అగ్రవర్ణాల మద్దతుతో వచ్చే ఎన్నికల్లో విజయం సాధించే దిశగా అడుగులు వేస్తున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. ఒక బీసీ బిడ్డగా తెలంగాణ అసెంబ్లీ అడుగుపెట్టి నియోజకవర్గ సమస్యలను పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. తనకు ఏ పార్టీ టికెట్ ఇవ్వకపోయినా స్వతంత్ర్య అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ పాదయాత్రలో నియోజకవర్గ ప్రజలు, యువసేన సభ్యులు ఎస్సీ, ఎస్టీ, బీసీ అణగారిన వర్గాల, అగ్రవర్ణాల ప్రజలు భారీ ఎత్తున పాల్గోని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువసేన సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

రెడ్డి జెఎసి రాష్ట్ర కార్యదర్శిగా ప్రభాకర్‌రెడ్డి

రాయపోల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త

రెడ్డి సంఘాల జేఏసీ రాష్ట్ర కార్యదర్శిగా పల్సనూరి ప్రభాకర్‌రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు అప్పమ్మగారి రాంరెడ్డి అదివారం గజ్వేల్‌లో నియామక పత్రం అందజేసారు.ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గంలో అవకాశం కల్పించిన రాష్ట్రఅధ్యక్షులు రాంరెడ్డి గారికి,గజ్వేల్ నియోజకవర్గ రెడ్డి సంఘం జేఏసీ అధ్యక్షులు కృష్ణారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.పేద రెడ్డి సామాజికవర్గ అభ్యున్నతికి రెడ్డి జేఏసీ కృషి చేస్తుందన్నారు.అలాగే సిఎం కేసిఆర్ ఇచ్చిన హామిలైన రెడ్డి సంఘం కార్పొరేషన్ ఏర్పాటుకు వత్తిడి తెస్తూ రాష్ట్ర వ్యాప్తంగా రెడ్డి సామాజిక వర్గాన్ని చైతన్యం చేస్తామని అన్నారు.అంతే కాకుండా త్వరలోనే రాష్ట్ర స్థాయి రెడ్డి సంఘాల సదస్సును ఏర్పాటు చేసి రెడ్డి సామాజిక వర్గం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను చర్చించి సంఘటితంగా ఉండే విధంగా దృష్టి సారించనున్నట్లు తెలిపారు.

హైదరాబాద్‌లో కెసిఆర్ చేతుల మీదుగా బిఫాం అందుకుంటున్న మంత్రి తన్నీరు హరీష్‌రావు

సిఎం చేతుల మీదుగా బి-ఫాం అందుకున్న మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

మంత్రి తన్నీరు హరీష్‌రావు హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో ఆది వారం సిఎం కెసిఆర్ చేతుల మీదుగా సిద్దిపేట నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా బిఫాంను అందుకున్నారు.మంత్రి హరీష్‌రావు సిద్దిపేట నియోజకవర్గ అభ్యర్థిగా ఏడవ సారి బరిలోకి దిగనున్నారు.

సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి హరీష్‌రావు

సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట రూరల్, అక్టోబరు 15, ప్రభాతవార్త : సిద్దిపేట పట్టణ శివారులోని నాగదేవత టెంపుల్ చౌరస్తా సమీపంలోని సిరిసిల్ల బైపాస్ రోడ్డులో ఈనెల 17న నిర్వహించతలపెట్టిన సిఎం కెసిఆర్ ప్రజా ఆశీ ర్వాదసభ ఏర్పాట్లను మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆదివారం సాయం త్రం పరిశీలించారు.సభ ఏర్పాట్లను పరిశీలిఆచరు.ఈసందర్భంగా ఏర్పాట్లనై పార్టీ శ్రేణులకు పలు సూచనలు చేస్తూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాటు చేయాలన్నారు.పార్కింగ్‌కు ఇబ్బందులు కలుగకుండా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలన్నారు.ఆయన వెంట సుడా చైర్మెన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి,ఎఎమ్‌సి చైర్మెన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజనర్సు,వైస్ చైర్మెన్ కనుకరాజుతో పాటు తదితరులు ఉన్నారు.

మల్లికార్జునస్వామిని దర్శించుకున్న డిప్యూటీ స్పీకర్

స్వామి వారిని దర్శించుకుంటున్న డిప్యూటి స్పీకర్ పద్మారావుగౌడ్

కొమురవెల్లి, అక్టోబరు 15, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామిని డిప్యూటి స్పీకర్ పద్మారావుగౌడ్ ఆది వారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకుముందు ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. పూజా కార్యక్రమంల అనంతరం ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ ముత్యం నరసింహులు,నామిరెడ్డి సొజన్యరెడ్డి, రవిందర్‌రెడ్డి, టిఆర్ఎస్‌వి నాయకులు ఎర్పుల మహేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి రద్దు..

మెదక్ అర్బన్, అక్టోబర్15 ప్రభాతవార్త: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర శాసన సభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండటం, అధికారులు నోడల్ అధికారులు, వివిధ రకాల ఎన్నికల విదుల్లో నిమగ్నమై ఉండటం వలన ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా కొనసాగుతుందని అన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

అభివృద్ధి మా నినాదం.. సంక్షేమం మా విధానం

-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

అమీన్‌పూర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమం మరింత ముందుకు కొనసాగా లంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయ కత్వంలోని బీఆర్ఎస్ పార్టీని నిండు మనస్సుతో ఆశీర్వదించి హాట్రిక్ విజయాన్ని అందించాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెదిరి టౌన్‌షిప్, హెచ్ఎంటీ కాలనీల్లో బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని ఎమ్మెల్యే జీఎంఆర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా కాలనీల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. గత పదేళ్లలో అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన ప్రగతిని వివరించారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా అమీన్‌పూర్ గ్రామ పంచాయితీని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసి 150 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. ప్రతి కాలనీలో సీసీ రోడ్లు, యూజీడీలు, మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందించడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల మహిళల మంగళ హారతులతో స్వాగతం పలికి తమ సంపూర్ణ మద్దతును ఎమ్మెల్యే జీఎంఆర్‌కు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కౌన్సిలర్ల కల్పన ఉపేందర్‌రెడ్డి, రాజేశ్వరి, స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

మాట్లాడుతున్న సిఎం కెసిఆర్

మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

ఆరునెలల్లో సిఎంగా వచ్చి గౌరవెల్లి ప్రాజెక్టును ప్రారంభిస్తా

◆ గతంలో హుస్నాబాద్‌ను చూస్తుంటే కళ్లల్లో నీరు వచ్చేది ◆ నేడు పచ్చని పొలాలతో కళకళలాడుతుంది

హుస్నాబాద్/హుస్నాబాద్‌రూరల్/అక్కన్నపేట, అక్టోబరు 15,ప్రభాతవార్త

హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్యశ్యామం చేయడానికి ఆరు నెలల్లో గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తిచేసి 1 లక్ష 6 వేల ఎకరాలకు సాగునీరు అందించడానికి సిఎం హోదాలో మీ ఆశీర్వాదం తీసుకోవడానికి మళ్లీ వస్తా నని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. ఆదివారం హుస్నా బాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాను గతంలో హెలికాప్టర్‌లో వెళుతుంటే ఎటు చూసినా ఈ ప్రాంతంలో కరువు కనిపించేదని కరువు చూస్తుంటే కళ్లలో నీరు వచ్చేదని...నేడు లక్ష్మిదేవి నాట్యం ఆడినట్లు పచ్చని పొలాలు దర్శనమిస్తున్నా యన్నారు. ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు గౌరవెల్లి ప్రాక్టును పూర్తి చేయడంతో పాటు శనిగరం ప్రాజెక్టు మరమ్మతు చేపడతామన్నారు. కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయానికి చిన్న తనంలో వచ్చేవాడినని ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేసే బాద్యత తీసుకుం టానన్నారు. సిద్దిపేట నుండి ఎల్కతుర్తి వరకు జాతీయ రహదారి కావాలనే మీకోరికను పరిశీస్తామన్నారు. మొదటిసారి తాను ముఖ్యమంత్రి అయినప్పుడు మంత్రిగాఉన్న కెప్టెన్ లక్ష్మికాంతరావు మహా సముద్ర గండి గురించి చెప్పగానే స్వయంగా వచ్చి దానిని పరిశీలించి పూయించిన విషయాన్ని గుర్తు చేశారు. పోసిన కట్ట ఫలితంగా భూగర్భ జలాలు పెరిగి వం దల ఎకరాలకు సాగునీరు అందుతోందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని గౌరవెల్లి ప్రాజెక్టు లింకు కాలువలకు 250కోట్లు మంజూరై ఉన్నాయని ఎన్నికలు పూర్తి కాగానే వెంటనే లింకు కాలువలు పూర్తి చేసుకుందామన్నారు. ఒక్క ఓటు తలరాత, తాలుకా, జిల్లా, రాష్ట్రాల భవిష్యత్తునే మారుస్తోంద న్నారు. ఓటు వేసేముందు ఒక్కసారి ఆలోచించు కోవాలన్నారు. ముల్కనూర్‌లో బస్‌స్టాండ్‌తో పాటు ఎల్కతుర్తిలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

రేణుక ఎల్లమ్మ దయతో సెంచరీ కొట్టి హ్యాట్రిక్ సాధిస్తాం -మంత్రి హరీష్‌రావు

గత ఎన్నికల్లో సిఎం కెసిఆర్ హుస్నాబాద్ నుండి ప్రజా ఆశీర్వాద సభతో ఎన్నికల శంఖారావం పూరించి 88 సీట్లు సాధించారని ఈసారి తిరిగి ఇక్కడి నుండే ఎన్నికల శంఖారావానికి శ్రీకారం చుట్టి 100 సీట్లు సాధించి హ్యాట్రిక్ సాధిస్తామని మంత్రి హరీష్‌రావు ధీమా వ్యక్తం చేశారు. హుస్నాబాద్ రేణుక ఎల్లమ్మ తల్లి దయతో 100 సీట్లు సాధించడం ఖాయమ న్నారు. బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోతో తెలం గాణ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తుండగా ప్రతిపక్ష నాయకుల గుండెల్లో మాత్రం రైళ్లు పరిగెడుతున్నా యన్నారు. కేసీఆర్ మాట ఇచ్చారంటే తప్పరని మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రతీ అంశాన్ని అమలు చేసి తీరుతారని ప్రజలకు నమ్మకం ఉందన్నారు. నాటి గోడమీది రాతలు నినాదాలు నిజం చేసిన ఘనత కెసిఆర్‌కె దక్కుతుందన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మర్చిన ఘనత కెసిఆర్‌కె దక్కు తుందన్నారు. మచ్చలేని మంచి మనిషి,సౌమ్యుడు సతీష్‌కుమార్‌ను భారీ మెజారిటీతో ఈ ప్రాంత ప్రజలు మోడోసారి గెలిపించుకోవాలన్నారు. హుస్నాబాద్‌లో సతీష్‌కుమార్,రాష్ట్రం బిఆర్ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్య క్షులు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే సతీష్ కుమార్‌లు మాట్లాడుతూ ఈప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన గౌరవెల్లి ప్రాజెక్టు ప్రతిపక్షాలు ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా పూర్తి చేసి ట్రయల్‌రన్ విజయవంతంగా చేసుకున్నామన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ప్రతి పక్షాలకు పుట్టగతులు ఉండవని గౌరవెల్లి ప్రాజెక్టును ఎన్‌జిటీలో కేసు వేసి ఆపారని మండిపడ్డారు. సిఎం కేసిఆర్ సహకారంతో ఇప్పటివరకు హుస్నాబాద్ నియోజకవర్గాన్ని 90 వేల కోట్లతో అభివృద్ధి చేశా మని వివరించారు. సభలో మాజీ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ లక్ష్మికాంతరావు, హన్మకొండ జిల్లా చైర్మెన్ సుధీర్‌కుమార్, సిద్దిపేట జిల్లా చైర్‌పర్సన్ రోజారాధాకృష్ణశర్మ, సీనియర్ నాయకులు కర్ర శ్రీహరి, రవీందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, ఎంపిపి లకావత్ మానస సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు సంక్షేమ పథకాలను వివరిస్తాం....ఓటును అభ్యర్థిస్తాం

సిఎం కేసీఆర్ చేతుల మీదుగా బి-ఫామ్ అందుకున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి ఆశీర్వాదం... పటాన్ చెరు నియో జక వర్గ ప్రజల అభిమానంతో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పటాన్‌చెరు నియోజక బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మూడోసారి పోటీ చేసే అవకాశం రావడం ఆనందంగా ఉందని, గడపగడపకు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వారి ఆదరా భిమానాలతో హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేస్తా మని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని బిఆర్ఎస్‌పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఎమ్మెల్యే జిఎంఆర్ పటాన్‌చెరు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బిఫామ్ అందుకున్నారు. పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్‌చౌక్‌వద్ద పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంబరాల్లో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ ఇండి యాగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గాన్ని పది సంవత్సరాల కాలంలో అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ఆదర్శప్రాయంగా నిలిపామని తెలిపారు. ప్రతి ఇంట్లో అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో రెండుసార్లు పటాన్‌చెరు ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో పాటు రాబోయే అసెంబ్లీ ఎన్నిక ల్లోనూ హ్యాట్రిక్ విజయాన్ని అందించి సీఎం కేసీఆర్‌కు కానుకగా అందిస్తామని తెలిపారు.

ఇది ప్రజల మేనిఫెస్టో.....

రాష్ట్రంలో అన్ని వర్గాల ఆర్థిక అభ్యున్నతి లక్ష్యం గా సీఎం కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల మెనిఫెస్టో రూపొందించారని ఎమ్మెల్యే జీఎంఆర్ తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం అలుము కున్న చీకటిని పారద్రోలే విధంగా పాలసీలు రూపొం దించి... పదేళ్లలో దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దిన మహోన్నత నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. పెరిగిన సంపదను ప్రజలకు పంచాలన్నా లక్ష్యంతో మేని ఫెస్టో రూపొందించారని తెలిపారు. హామీ ఇస్తే అమలు చేసే వరకు నిద్రపోని వ్యక్తిత్వం గల సీఎం కేసీఆర్..మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామి నెరవెరుస్తా రని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే బిఆర్ఎస్‌పార్టీ మేనిఫెస్టో విడుదల సందర్భంగా పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ విజయ్ కుమార్ మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు గూడెం మధుసుదన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు అఫ్జల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అశోక్, నాయకులు, కార్యకర్తలు, మహిళలలు బారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కేసీఆర్ చేతుల మిదుగా బీఫాం అందుకుంటున్న గూడెం మహిపాల్‌రెడ్డి

బిఆర్ఎస్ మ్యానిఫెస్టో విడుదలతో నేతల సంబరాలు

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

బిఆర్ఎస్ అధినేత సిఎం కేసిఆర్ ఎన్నికల శంఖారావానికి ముందు హైద రాబాద్‌లో మ్యానిఫెస్టో విడుదల చేయడంతో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు జిల్లాలో టపాసులు పేల్చి స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్‌కు సిఎం కెసిఆర్,మంత్రి హరీష్‌రావులకు అను కూలంగా పెద్దఎత్తున నినాదాలు హోరెత్తించారు.గ్రామాలలో పట్టణాలలో సంబ రాలు మిన్నంటాయి.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద టపాసులు పేల్చి మిఠాయి పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.చెప్పినదానికంటే చేసి చూపించే నాయకుడు సిఎం కెసిఆర్ అన్నారు.సిఎం కెసిఆర్ పథకాలు ప్రతి ఇంటికి ధీమా కలిగిస్తున్నాయన్నారు.మ్యానిఫెస్టో అన్ని ప్రజలను ఆకర్శించేలా ఉందన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి,ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు కనుకరాజు,సాయిరాం,ఇర్షద్ హుస్సేన్,శ్రీను,రమేష్,ఎల్లేష్,రాజేశంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సంబరాలు జరుపుకుంటున్న పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు

ఏడుపాయల్లో ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

పాపన్నపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త:

వనదుర్గా భవాని మాత సన్నిధిలో ఆదివారం శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభం అయ్యాయి. వేకువ జామున అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, అఖండ దీపారాధన, కలశస్థాపన నిర్వహించారు. కాగా అమ్మవారికి జిల్లా కలెక్టర్ రాజర్షీషా దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించి ఉత్సవాలను ప్రారంభించారు.

ఘనంగా పల్లకి సేవ...

ఏడుపాయల వనదుర్గామాత ఆలయంలో అమ్మ వారిని శైలపుత్రిరూపంలో అలంకరించి గోకుల్ షెడ్ వరకు పల్లకిలో భాజా భజంత్రీలతో అమ్మవారిని స్మరించుకుంటూ అమ్మవారిని తరలించారు.

మొదటి రోజు శైలపుత్రిగా...

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లోభాగంగా మొదటి రోజైన ఆదివారం అమ్మవారిని శైలపుత్రిగా (బాత్రిపుర సుందరి దేవిగా) ఆకారంలో ముదురు పసుపు రంగు తో అలంకరించారు. చండి ఉపాస కులు సనాతన శర్మ వేదమంత్రాలు వల్లిస్తుండగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని,ఆలయంలోని మూలవిరాట్ విగ్రహాన్ని ముదురు పసుపురంగు పట్టుచీరతో అమ్మవార్లను అలంకరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు దంపతులు, ఆలయ కమిటీ చైర్మన్ సాతెల్లి బాలగౌడ్, ఇఒ మోహన్‌రెడ్డి, జిల్లా నైతు కమిటీ అధ్యఓఉలు సోములు, సర్పంచ్‌లు ఫోరం అధ్యక్షులు కుబేరుడు ఎంపిటిసి సభ్యులు సరస్వతి వెంకటేశం, లక్ష్మి, సర్పంచ్‌లు గురుమూర్తిగౌడ్, ఆలయ ధర్మకర్తలు మాణెమ్మ, కిషన్, ఎన్.సిద్దిరాములు, యు.వెంకటేశం, డి.మనోహర్, పి.రఘువీర్, ఎం. నాగభూషణం, ఏ.మోహన్‌రావు,ఎస్.సాయిలు, పెంటయ్య, ఆర్.చక్రపాణి,యాదగౌడ్,ఆర్.బాగారెడ్డి, శ్రీనివాస్‌రావు, శంకర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

నేడు బ్రహ్మచారినిగా దర్శనం...

దేవి నతరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజైన సోమవారం అమ్మవారిని దుర్గామాత బ్రహ్మ చారిని (గాయత్రిదేవి)గా అలంకరించనున్నారు. గులాబీ రంగు అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ బాలగౌడ్, ఇఒఉ మోహన్‌రెడ్డిలు తెలిపారు.

అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన కలెక్టర్ దంపతులు

వనదుర్గాదేవి మాత సన్నిధిలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కలెక్టర్ తదితరులు

దుద్దెడలో అసమ్మతి నాయకులు సమావేశం నిర్వహిస్తున దృశ్యం

కొండపాక బిఆర్ఎస్‌లో అసమ్మతి సెగలు

మంత్రి మమ్మల్ని పట్టించుకోవడం లేదు

5 రోజుల్లో అభిష్టానం స్పందించాలి

కొండపాక, అక్టోబర్ 15, ప్రభాతవార్త : మంత్రి హరీష్‌రావు మమ్మల్ని మా సమస్యలను ఎప్పుడు పట్టించుకోలేదని బిఆర్ఎస్ అవిర్భావం నుండి పార్టీలో పని చేస్తున్న పలితం లేదని పలువురు బిఆర్ఎస్ అసమ్మతి నేతలు ఆరోపించారు. ఆదివారం దుద్దెడ ఎల్లమ్మ దేవాలయం వద్ద బిఆర్ ఎస్ అసమ్మతి నేతలు సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు మా సమస్యలను ఏనాడు పట్టించుకోలేదని సీఎం నియోజకవర్గంలో ఉన్న కొండపాక మండలం ఏలాంటి అభివృద్ధికి నోచు కోలేదన్నారు. స్థానిక నాయకులు కొందరు మంత్రికి లేనిపోనివి చెప్పడం వల్ల సీనియర్ నాయకులకు అన్యాయం జరుగుతుందని ఆవేధన వ్యక్తం చేశారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా పార్టీ అధికారంలో ఉన్న పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను పట్టించుకునే వారు కరువైనారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఉన్న కొంతమంది నాయకులతో మండల నాయకులు కుమ్మకై వారి అనుచరులకే దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి పథకాల్లో పేరు రాశారన్నారు. మా గ్రామాలు అభివృద్ధి చెందడం లేదని ప్రశ్నిసై జైల్లో వేయించారని అంకిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ బడేకోల్ నర్సింలు ఆవేదన వ్యక్తం చేశారు. గజ్వేల్ నియోజకవర్గానికి ఇంచార్జిగా పని చేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి తన అనుచరులకే పని చేస్తు నీనియర్లమైన మమ్మల్ని పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. కేసీఆర్ పై పోటి చేసి కేసీఆర్ ఓటమికే ప్రయత్నించిన ప్రతాప్‌రెడ్డికే పార్టీ బాధ్యతలు అప్పజేప్పడంతో మా పై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నడని అగ్రహం వ్యక్తం చేశారు. కొండపాక మండలంలోని కార్యకర్తలకు ఎ కష్టం వచ్చిన ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదన్నారు. అపదలో ఉన్న కార్యకర్తలను ఆదుకోలేక పోతున్నామని ఆసహనం వ్యక్తం చేశారు. ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు దగ్గరకు వెళ్లితే మీది నా నియోజక వర్గం కాదు అని కరాకండిగా చెప్పి తిరిగి వెనక్కి పంపించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. అన్ని రంగాల్లో మండలం వెనకబడి పోయిందని మాకు అభివృద్ధి పనులు కావాలంటే ఎవరికి చెప్పుకోవాలో ఆర్థం కాని పరిస్థితి దాపురించిందని మాకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. మాకు ఆపద వస్తె పలకరించే నాధుడే లేదని సీనియర్ నాయకుడు దోమల ఎల్లం అన్నారు. సమావేశంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, పిఎసిఎస్ డైరెక్టర్‌లు, బూర్గుల సురేందర్, మాజీ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్, దాదాపు 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీ అదిష్టానం స్పందించి మాకు 5 రోజుల్లో సమాదానం ఇవ్వకుంటే మూకుమ్మడిగా పార్టీకి రాజీనామాలు చేస్తామని హెచ్చరించారు.

సిఎం ఇలాకాలో బిఆర్ఎస్ అసంతృప్తి నేతల సమావేశం

18న భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం

ఫాంహౌజ్‌లో సమావేశమైన బిఆర్ఎస్ అసమ్మతి నాయకులు

గజ్వేల్, అక్టోబర్ 15 (ప్రభాతవార్త): ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఇలాకాలో ఆదివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఫాంహౌజ్‌లో బిఆర్ఎస్ పార్టీ అసమ్మతి నాయకులు సమావేశం ని

సమావేశంలో చేతులు ఎత్తి ఐక్యత చిహ్నం ప్రదర్శిస్తున్న వంశీచంద్‌రెడ్డి, అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పతనం ఖాయం

ఏఐసీసీ కార్యదర్శి చల్లావంశీచంద్‌రెడ్డి

ఆమనగల్లు, అక్టోబర్15, ప్రభాతవార్త: దశాబ్దకాలంగా ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తూ పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అసమర్థపాలనతో ధనిక రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారిపోయిందని ఆయన విమర్శించారు. వచ్చే ఎన్నికలలో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పి కాంగ్రెస్ పార్టీకి పట్టం కడుతారని వంశీచంద్‌రెడ్డి జోస్యం చెప్పారు. కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం బైరాపూర్ గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు ఠాకూర్ బాలాజీసింగ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వంశీచంద్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6గ్యారంటీల స్కీంలను కసిరెడ్డినారాయణరెడ్డితో కలిసి వంశీచంద్‌రెడ్డి వివరించారు. గ్యారంటీ స్కీంల పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందన్నారు. మహిళలకు సముచిత స్థానం కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని వంశీచంద్‌రెడ్డి, నారాయణరెడ్డిలు కొనియాడారు. వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ప్రజల ఛీత్కారానికి గురికాకతప్పదన్నారు. సుధీర్ఘ చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీతోనే బంగారు తెలంగాణ సాధ్యమని వారు ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కాంగ్రెస్‌లో భారీ చేరికలు

మర్పల్లి, అక్టోబర్15, ప్రభాతవార్త: వికారాబాద్‌లో నిర్వహిస్తున్న కాంగ్రెస్ భారీ బహిరంగ సమావేశంలో రేవంత్‌రెడ్డి ప్రసాద్‌కుమార్ సమక్షంలో మర్పల్లి మండలం నుడి భారీ చేరికలు ఉంటాయని తెలిసింది మర్పల్లి మండలం నుండి జిల్లా గ్రంధాలయ మాజి చైర్మెన్ కోండల్‌రెడ్డి సహకార సంఘం చైర్మెన్ ప్రవీన్‌రెడ్డి వైస్ చైర్మెన్ పసి మార్కేట్ ఉపాద్యక్షులు రామేశ్వర్ పలువురు డైరెక్టర్లు సర్పంచ్‌లు వారి అనుచరులతో పార్లీలో చేరుతున్నట్లు వారుతెలిపారు మర్పల్లి నుండి భారీ జనసమీకరణ చేస్తున్నారు బీఆర్ఎస్ మండల మాజి యువజన సంఘం అద్యక్షులు సురేష్ కోండల్‌రెడ్డి రామేశ్వర్ నాయకులు స్వచ్ఛందంగా వాహనాలు పెట్టి జనాలను సమావేశానికి తరలిస్తామని వారు తెలిపారు.

ప్రజాసమస్యలే మా ఎజెండాగా పనిచేస్తాం

బీఎస్పీ అభ్యర్థి క్రాంతికుమార్

బంట్వారం, అక్టోబర్ 15, ప్రభాతవార్త: ప్రజా సమస్యలే మా ఎజెండాగా పనిచేస్తానని బహుజన సమాజ్ పార్టీ వికారాబాద్ నియోజకవర్గ అభ్యర్థి జి.క్రాంతికుమార్ పేర్కొన్నారు. ఆదివారం బంట్వారం మండల పరిధిలోని సలబత్తాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటించి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజల సమస్యలను పట్టించుకునే వారే కరువయ్యారని, ప్రభుత్వాలు సైతం సమస్యలను పక్కదారి పట్టించి చేతులెత్తిస్తున్నాయని దుయ్యబట్టారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనని గెలిపిస్తే, ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించే దిశగా పనులు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు అదే ధోరణితో పనిచేస్తున్నాయని, బీఎస్పీ మాత్రం అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఇలాంటి పార్టీని గెలిపించడం వల్ల నియోజకవర్గం, రాష్ట్రం అభ్యున్నతి సాధిస్తుందని తెలిపారు. ప్రజా సమస్యలను పట్టించుకోని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆయన పిలుపునిచ్చారు. మండల నాయకులు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన మెథడిస్ట్ జిల్లా ఐదవ క్రీడా జాతర

మొయినాబాద్, అక్టోబర్ 15 ప్రభాతవార్త: మొయినాబాద్ మండలంలో గత రెండు రోజులుగా జరిగిన మెథడిస్ట్ జిల్లా ఐదవ క్రీడా జాతర శనివారం రాత్రితో విజయవంతంగా ముగిసింది. అత్యంత ఉత్కంఠభరితమైన ఈ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన క్రీడోత్సవాల ముగింపులో సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి భీమ్ భరత్ మాట్లాడుతూ మెథడిస్ట్ జిల్లా ఐదవ క్రీడా జాతర అద్భుతంగా నిర్వహించారని అని నిర్వాహకులను కొనియాడారు. ఇటువంటి క్రీడా పోటీల వల్ల యువతలో పోటీ తత్వం, క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతుందని అన్నారు. ఈ దేశానికి క్రైస్తవ మిషనరీలు రాకపోయి ఉంటే అణగారిని జాతుల బతుకులు ఇంకా అంధకారంలోనే ఉండేవని అన్నారు. ఈ సమాజానికి విద్య, వైద్యం, ఆహారం అందించడంలో మిషనరీ సంస్థల పాత్ర ఎంతో ఉందని ఆయన పేర్కొన్నారు. మరో ముఖ్య అతిథి డాక్టర్ డి.భీంరాజ్ మాట్లాడుతూ ఆనాటి నుంచి క్రైస్తవ మిషనరీలు వచ్చి నిస్వార్థమైన సేవలు అందించడం వల్లే వైద్య, విద్యా రంగంలో పురోగతి కలిగిందని అన్నారు. హెచ్‌ఆర్‌సీ యూత్ డైరక్టర్, మెథడిస్ట్ జిల్లా అధ్యక్షుడు పాడిగల ప్రణయ్, బోడ రాహుల్, చేవెళ్ల ప్రవచరణ్, పలువురు పాస్టర్లు, మిషనరీ సంఘాల ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో ముగిసిన జోనల్ స్థాయి క్రీడా పోటీలు

నర్సాపూర్, అక్టోబర్ 15.ప్రభాతవార్త: గత రెండు మూడు రోజులుగా నర్సాపూర్‌లోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాల ,కళాశాల మైదనాంలో జోనల్ స్థాయి క్రీడా పోటీలు సాగాయి. ఈమేరకు ఆదివారం చివరి రోజు ఈ జోనల్ స్థాయి క్రీడా పోటీలు ముగిశాయి. ఈ సందర్భంగా ఈ పోటీలలో విజేతలైన విద్యార్థులకు, గెలుపొందిన జట్లకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది.ఈ జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో కబడ్డి,వాలీబాల్, హ్యాండ్ బాల్,చెస్, బ్యాట్ మెంటల్ తదితర పోటీలను నిర్వహించారు.అంతేగాక పరుగుపందేలు, టెన్నిస్‌కోట్, పోటీలతో పాటు లాంగ్ జంప్, హై జంప్, డిస్కస్ త్రో, షాట్‌పుట్ క్రీడలను కూడ నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నగురుకులాల పాఠశాలల, కళాశాలల ప్రాంతీయ సమన్వయ కర్త సంపత్‌కుమార్ మాట్లాడుతూ ఈ క్రీడాపోటీల్లో గెలుపు ఓటములు సహజమని పేర్కొన్నారు. ఇప్పుడు ఓడిన వారు రాబోవు పోటీలలో గెలుపొందుతారని అన్నారు. ఈ సందర్భంగా ప్రాంతీయ సమన్వయ కర్త సంపత్‌కుమార్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో గురుకుల పాఠశాల ,కళాశాలలఅధ్యాపక బృందం, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో ముగిసిన జోనల్ స్థాయి క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం చేస్తున్న గురుకుల పాఠశాల, కళాశాలల ప్రాంతీయ సమన్వయ కర్త సంపత్‌కుమార్ తదితరులు

తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమమే బిఆర్ఎస్ ఎజెండా

జెడ్పిటిసి జంగారెడ్డి

బీఆర్ఎస్‌లో చేరికలు అనంతరం ఎన్నికల సమరానికి బీఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్న నాయకులు

కందుకూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త: బిఆర్ఎస్ పాలనద్వారానే తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాదిస్తుందని జరుగబోయే ఎన్నికలలో మళ్లి బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ చేర్మెన్ ఎస్ సురేందర్‌రెడ్డిలు పేర్కొన్నారు.జరుగబోయే ఎన్నికల సమాయత్త కార్యక్ర మాలలో బాగంగా మండల పరిదిలోని సరస్వతిగూడ, అగర్మియాగూడ, జబ్బార్‌గూ డ, తిమ్మాపురం, లేమూరు, బైరాగిగూడ, బేగరికంచ గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో వివిద పార్టీలనుండి వచ్చిన కార్యకర్తలను బిఆర్ఎస్ పార్టీ కండు వాలను కప్పి పార్టీలో చేర్చు కున్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మా ట్లాడుతు సాదించుకున్న తెలంగాణల కేసిఆర్ నాయకత్వంలో అమలు జరుగుతున్న అభివృద్ధిసంక్షేమ కార్యక్రమాలను జనరంజకంగా ఉన్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజలు అనందంగా ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో అంజనేయస్వామి గుడిలేని గ్రామంలేదని అదేవిదంగా సిఎం కేసిఆర్ నాయకత్వంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకం చేరని ఇల్లులేదని ఇది అతిశయోక్తి కాదని పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో సబితా ఇంద్రారెడ్డి నాయకత్వంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఈ ప్రాంత ప్రజలు గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. రాష్ట్ర మంత్రిగా బాద్యతలు నిర్వహిస్తునే నియోజకవర్గం అభివృద్ధిపైన ప్రజా సంక్షేమంపైన ప్రత్యేక దృష్టి పెట్టి రోజుకు 18 గంటలకు పైనే ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేస్తుందన్నారు. సబితాఇంద్రారెడ్డి నాయకత్వంలో మహేశ్వరం నియోజకవర్గం ఎడ్యుకేషన్ హబ్‌గా మారిందని నియోజకవర్గం పరిదిలో డిగ్రి కళాశాలలు మెడికల్ కలేజీలు, లాకాలేజీ అనేక గురుకులాలు ఏర్పడ్డాయని కందుకూరు మండల పరిది లోనే 450 పడకల ప్రభుత్వ అసుపత్రి రానున్నదని ప్రజలకు ప్రధానమైనవి విద్య, వైద్యం అని వాటిని ఈప్రాంత ప్రజలకు చేరువలోకి తెచ్చిన ఘనత సబితాఇంద్రా రెడ్డికే దక్కుతుందన్నారు. ఇక భారిపరిశ్రమలు వస్తున్నాయని ప్రపంచంలోని ప్రధాన పరిశ్రమలు తెలంగాణ వైపు చూస్తున్నాయని అది మహేశ్వరం నియోజకవర్గంతో ముడిపడి ఉన్నదన్నారు. అదేవిదంగా ఈ ప్రాంతంలోనే అంతర్జాతీయ విమానాశ్ర యం ఉన్నదని దానికితోడు హైద్రాబాద్,ఏయిర్‌పోర్ట్, నుండి కందుకూరు మండలం వరకు మెట్రో రైలు ఏర్పాటు కానున్నదన్నారు. ఇక వ్యవసాయ రంగానికి శాశ్వతంగా నీటి సమస్యను తీర్చడానికి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పతకం ద్వారా ఈ ప్రాంతానికి కృష్ణానీరు రానున్నదని ఇలాంటి అవకాశాలను ప్రజలకు దూరం కాకుండా ఉండాలంటే మళ్లి సిఎం కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని ఈ ప్రాంతం నుండి బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీచేస్తున్న సబితాఇంద్రారెడ్డిని గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు. విపక్షాల మాటలపైన ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని గతంలో వారి పాలన చూశారని నేడు వారు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో వారు అమలు చేస్తున్న అబివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూస్తున్నారని అందుకే నమ్మకంలేక వేరువేరుపార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి ప్రత్యేక స్తానం ఉంటుందని అందరు సమన్వయంతో పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీ పాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రాము, భూపాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్, పంచంజ్యోతి, బిఆర్ఎస్ నాయకులు మేఘనాద్‌రెడ్డి, విజయేందర్‌రెడ్డి, లక్ష్మనర్సిం హ్మారెడ్డి, వట్నాల ఈశ్వర్‌గౌడ్, పున్నబిక్షపతి, రేవంత్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, సోలిపేట అమరేందర్‌రెడ్డి, ఎంపిటిసి కాకి రాములు, సర్పంచ్ సరళమ్మపాండు, కాకి ధశరథ, రాగనిక్రిష్ణ, డిల్లి పాండు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యం : ఏనుగు జంగారెడ్డి

కందుకూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విదానాలు ప్రజల పాలిట గుదిబండగా మారాయని ప్రజా జీవనం అస్త వ్యస్తమైందని ప్రజల సమస్యలు తీరాలన్నా వారిఆకాంక్షలు నెరవేరాలన్నా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని జెడ్పి మాజీ ఫ్లోర్‌లీడర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్నికల ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో బాగంగా కందుకూరు మండలంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ క్రిష్ణానాయక్ అద్వర్యంలో బాచుపల్లి, పులిమామిడి, మాదాపూర్ గ్రామాలలో జరిగిన ఈ కార్యక్రమలలో బడంగ్‌పేట మున్సిపల్ మేయర్ పారిజాత నర్సింహ్మారెడ్డి తో కలిసి పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించిన కాంగ్రెస్ అధినాయకురాలు సోనియాగాంది ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే మాయమాటలతొ అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రజల ఆకాంక్షలను గుంగలోతొక్కిందన్నారు. ఇటు బిఆర్ఎస్ పార్టీ, అటు కేంద్రంలో ఉన్న బిజెపి తెలంగాణ ప్రజలకు ఇరగబెట్టింది ఏమి లేదని దొందు దొందేనని విమర్శించారు. మళ్లి ఎన్నికలు వచ్చాయని ప్రజలకు లేనిపోని ఆశలు కల్పించేలా వాగ్దానాలు చేసి మళ్లి అధికారం చేజిక్కించుకోవాలని ఉవ్విల్లూరతున్నారని అయినా ప్రజలు నమ్మె స్తితిలో లేరని అందుకే అయా పార్టీల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ లోకి వచ్చి చేరుతున్నారని బాచుపల్లి గ్రామనుండి అయా పార్టీల వారు కాంగ్రెస్ కండువా లుకప్పుకోవడం శుభసూచకమన్నారు. కాగ్రెస్ పార్టీ ప్రకటించిన అరు గ్యారంటీ పథకాలను చూసి భయపడిపోయిన బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ప్రకటించిన హమీలు రాయితీల వారిగా ఇస్తామనడం హస్యాస్పదమన్నారు. రైతులకు రైతుబందు పథకం 16 వేలకు పెంచుతున్నామని ప్రకటించిన కేసిఆర్ రుణమాఫీ పథకాన్ని పక్కన పెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధకారంలోకి రాగానే రూ 2 లక్షలు మాఫీ ఎంతో ఉపయోగంగా ఉంటుందని సూచించారు. తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని ప్రజల కస్టాలు తీరుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైస్ఎంపిపి శమంతప్రభాకర్‌రెడ్డి, నరసింహ్మారెడ్డి, కప్పాటిపాండురంగారెడ్డి, అందుగుల సత్యనారాయణ, సరికొండ మల్లేష్, రాణాప్రతాప్‌రెడ్డి, సరికొండ జగన్, నరసింహచారి, బాబు, అఫ్జల్, సిద్దేశ్వర్‌గౌడ్, ప్రశాంతిరెడ్డి అయా గ్రామాల కాంగ్రేస్ శ్రేనులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు దిమ్మతిరిగేలా బిఆర్ఎస్ హామీలు

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 15, ప్రభాతవార్త: కాంగ్రెస్‌కు దిమ్మతిరిగేలా సిఎం కెసిఆర్ ప్రకటించిన హామీలు ఉన్నాయని బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు.ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో బిఆర్ఎన్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం నూతన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల మేనిఫేస్టోలో ప్రకటించిన హామీలన్ని పేదలకు లబ్ధిచేకూరేల ఉన్నాయని కొనియాడారు.టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్నపూర్ణ పథకంతో రేషన్ షాపుల ద్వార సన్న బియ్యం అందజేస్తామని అదేవిదంగా రైతుబంధు సాయాన్ని విడతల వారిగా మొదటి సంవత్సరం రూ.12వేలకు పెంచి క్రమంగా ఐదు సంవత్సరాల్లో గరిష్ఠంగా రూ.15వేలకు పెంచుతామన్నారు.విడతల వారిగా ఐదు సంవత్సరాల్లో వృద్ధాప్య పింఛన్‌ను రూ.5వేలకు,దివ్యాంగుల పింఛన్‌ను రూ.6వేలకు పెచుతామన్నారు. అర్హులైన మహిళలందరికి రూ.400లకే వంట గ్యాస్ సిలిండర్ అందజేస్తామని అన్నారు.కెసిఆర్ భీమా-ప్రతి ఇంటికి ధీమా పథకం ద్వార రూ.5లక్షల భీమాను కల్పిస్తామని అదేవిదంగా,సౌభాగ్యలక్ష్మి పథకం ద్వార అర్హులైన మహిళలందరికి ప్రతినేల రూ.మూడు వేలు గృహభృతి అందజేస్తామని అన్నారు.అగ్రవర్ణ పేదలకు ప్రతి నియోజకవర్గానికి ఒక రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేస్తామని వివరించారు. అసైన్డ్ భూములకు పాట్టా హక్కులు కల్పిస్తామని, పేదలకు ఇండ్ల స్థలాలు, మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు,ఉద్యోగులకు సీ.పీ.ఎస్‌పై అధ్యాయన కమిటీ నియమించి కమిటీ నివేదిక మేరకే నిర్ణయం తీసుకుంటామని అన్నారు. దేశంలో ఎక్కడలేని విదంగా ఆర్థిక పాలసీ,కరెంటు పాలసీ,త్రాగునీటి పాలసీ, ఇరిగేషన్ పాలసి,అగ్రికల్చర్ పాలసీ, దళిత్ పాలసీ, వెల్ఫేర్ పాలసీ,విద్యా పాలసీ, హెల్త్ పాలసీ, హౌసింగ్ పాలసీ, పరిశ్రమల పాలసీ వంటి అనేక అభివృద్ధి పనులు చేసామని చెప్పారు.ప్రస్తుతం అమలవుతున్న పాలసీలన్ని యధావిధిగా కొనసాగిస్తామని అన్నారు.అదేవిదంగా అనాథలైన పిల్లల కోసం ప్రత్యేక పాలసీని తీసుకవస్తామని వివరించారు.ఈ హామీలతో పేదలందరికి మంచి జరుగుతుందని ఎన్నికల్లో మరో సారి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తే రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి కృపేష్,పార్టీ మండల అధ్యక్షులు బుగ్గరాములు,ఉప్పరిగూడ సర్పంచ్ బూడిద రాంరెడ్డి,మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ అకుల యాదగిరి తదితరులున్నారు.

విలేకరుల సామావేశంలో మాట్లాడుతున్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

అయ్యవారిపల్లి రామలింగేశ్వర సహకార పొదుపు సంఘం ఆధ్వర్యంలో సంస్మరణ సభ

షాద్‌నగర్, అక్టోంబర్ 15, (ప్రభాతవార్త) : ఫరూఖ్‌నగర్ మండలం అయ్యవారి పల్లిలోని రామలింగేశ్వర సహకార సంఘం ఆధ్వర్యంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పులుసుమామిడి నర్సింహులు జ్ఞాపకార్థం ఆదివారం సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు తదితరులు హాజరై పులుసుమామిడి నర్సింహులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సింహులు యొక్క పొదుపు డబ్బులను క్లైమ్‌కు సంబంధించిన పత్రాలను అతని కుమారుడు బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రమేష్‌కు సంఘం అధ్యక్షులు అందజేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ... సంఘం అభివృద్ధికి నర్సింహులు చేసిన సేవలను కొనియాడారు. గ్రామంలో ప్రతిఒక్కరు తమ డబ్బులను పొదుపు చేసుకోని భవిష్యత్తుకు ఉపయోగించుకునేలా ఈ సంఘాన్ని ఏర్పాటు చేయడం ద్వార ఎంతో మందికి లబ్ధి చేరుకుతుందని అన్నారు. సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన నర్సింహులు ఆత్మకు శాంతి చేకూరాలని సంస్మరణ సభలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కె.కృష్ణరాజు, సీఈఒ సుమంత్‌కుమార్ , సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులుకు నివాళులర్పిస్తున్న సంఘం సభ్యులు

కరాటే బెల్టుల ప్రదానం

కరాటే కలర్ బెల్ట్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

మేడ్చల్, అక్టోబర్ 15. ప్రభాతవార్త ఃి మేడ్చల్ పట్టణంలోని కేఎల్ఆర్ వెంచర్‌లో ఆదివారం యూనివర్సల్ 369 షటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో కలర్ బెల్ట్ పరీక్ష నిర్వయించారు. ఈ కరాటే పోటీలో 69 మంది విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చిన వారికి సర్టిఫికెట్‌తో పాటు బెల్టులను ప్రదానం చేశారు. వీరందరూ నవంబర్ నెలలో మేడ్చల్‌లో నిర్వయించబోయే జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొనబోనున్నారని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో కేఎల్ఆర్ వెంచర్ అధ్యక్షుడు నరేందర్, వాంకం ఇంటర్నేషనల్ కరాటే ఫౌండర్ శ్రీకాంత్, యూనివర్సల్ 369 అసోసియేషన్ ఫౌండర్ సాయికుమార్, అక్షయ, వరుణ్‌తేజ్, మున్నా, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో వజ్రేష్ యాదవ్‌కు టికెట్ కేటాయించడంతో నాయకుల వేడుకలు

మేడ్చల్‌లో టపాకాయలు కాల్చి వేడుకలు జరుపుకున్న కాంగ్రెస్ నేతలు

మేడ్చల్, అక్టోబర్ 15. ప్రభాతవార్త ఃి కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ప్రకటించడంతో మేడ్చల్ పట్టణంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు వేడుకలు జరుపుకున్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచి పెట్టారు. మేడ్చల్‌లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండ విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ చాప రాజు, నాయకులు రాఘవేందర్ గౌడ్, మహేష్, రాజు, నర్సింగ్ రావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఇక ప్రజావాణి రద్దు : మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ పోట్రు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 15, ప్రభాతవార్త

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిని రద్దు చేసినట్లు మేడ్చల్ జిల్లా నూతన కలెక్టర్ గౌతమ్ పోట్రు పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణిని రద్దు చేయటం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తరువాతనే ప్రజావాణిని తిరిగి యధావిధిగ నిర్వహి స్తామన్నారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రజావాణిని రద్దు చేశామని అన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం యధావిధిగా నిర్వహిస్తామని కలెక్టర్ వివరించారు. ఈ విషయాన్ని జిల్లా వ్యాప్తంగ ప్రజలు గమనించాలని కలెక్టర్ గౌతమ్ పోట్రు సూచించారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు

బషీరాబాద్,అక్టోబర్ 15,ప్రభాతవార్త: నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తి పై బషీరాబాద్ పోలీసులు ఆదివారం నాడు కేసు నమోదు చేశారు.ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.బషీరాబాద్ మండల పరిధిలోని జీవన్గి గ్రామానికి చెందిన తలారి నర్సిములు అక్రమంగా మద్యం నిలువ చేసి విక్రయిస్తున్నాడని పక్కా సమాచారం మేరకు బషీరాబాద్ పోలీసులు తనిఖీలు నిర్వహించి 16లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

దుర్గామాతకు పూజలు చేస్తున్న స్వాములు

వైభవంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

షాబాద్, అక్టోబర్ 15, ప్రభాతవార్త : దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు షాబాద్ మండలంలోని షాబాద్, కుమ్మరిగూడ, మల్లారెడ్డిగూడ, హైతాబాద్, తాళ్లపల్లి, సర్దార్‌నగర్ గ్రామాల్లో ఆదివారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అమ్మవారి మండపాలు విద్యుత్ కాంతులతో అలంకరించారు. మొదటి రోజు శ్రీబాలత్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చారు. ఆయా గ్రామాల్లో గ్రామస్థులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తాం

షాబాద్, అక్టోబర్ 15, ప్రభాతవార్త : చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పామెన భీంభరత్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్‌పార్టీ చేవెళ్ల టికెట్ అభ్యర్థిగా షాబాద్ మండలం నరేడ్లగూడ గ్రామానికి చెందిన పామెన భీంభరత్‌ను ప్రకటించడంతో షాబాద్ మండల పరిధిలోని నాగర్‌గూడ గ్రామంలో నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున్న బాణసంచ కాల్చి సంబురాలు జరుపుకున

మాట్లాడుతున్న నాగపురి రాజలింగం

స్థానికేతరులను ప్రోత్సహిస్తున్న కెసిఆర్

మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం

చేర్యాల, అక్టోబర్ 15, ప్రభాతవార్త : అనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉండి పదవుల్లో ఉన్నా స్వరాష్ట్రం కోసం ఎంతో సహకరించామని మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగంగౌడ్ తెలిపారు.ఆదివారం చేర్యాలలో ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాలుగా ఎలాంటి పదవులు ఇవ్వకున్నా బీఆర్ఎస్ పార్టీకి, ప్రజలకు సేవచేస్తూనే ఉన్నామని, అయినా కష్టపడ్డవారిని, స్థానికులను పార్టీ గుర్తించలేకపోతుందన్నారు. ఒకసారి ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎమ్మెల్సీగా గెలుపొంది ఈ ప్రాంతానికి నిధులు, నియామకాలు అందించామని చెప్పారు. ఎన్నో త్యాగాలతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఎంతోమంది అమరులైన వారు ఈ ప్రాంతంలో ఉన్నారని గుర్తు చేశారు. స్థానికులను వదిలి, స్థానికేతరులకు పదవులిచ్చినా పార్టీకి కట్టుబడి పనిచేశామన్నారు. తన కుమారుడు నాగపురి కిరణ్‌కుమార్ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజావసరాలను గుర్తించి సేవచేస్తున్నాడని అయినా పార్టీ గుర్తించలేకపోవడం బాధకరమన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ, అభివృద్ధికి సహకరించిన వారిని బీఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఆయనతో రేబర్తి మాజీ పీఏసిఎస్ చైర్మన్ గాలిరెడ్డి ఉన్నారు.

బాలమ్మ సేవలు చిరస్మరణీయం

-వంటిమామిడి ఏఎంసి చైర్మన్ జహంగీర్, డిసిసిబి డైరెక్టర్ అంజిరెడ్డి

బాలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

ములుగు, అక్టోబర్ 15 (ప్రభాతవార్త): స్వర్గీయ మాజీ సర్పంచ్ చింతకింది బాలమ్మ సేవలు చిరస్మరణీయమని వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్, ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి అన్నారు.ఆదివారం ములుగులో బాలమ్మ 14వ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలమ్మ సర్పంచ్‌గాఉన్నప్పుడు ప్రజలు ఎదుర్కున్న ఎన్నో సమస్యలను పరిష్కరించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు సలీం, ఎంపిపి లావణ్య అంజన్‌గౌడ్, జెడ్‌పిటిసి జయమ్మ అర్జున్‌గౌడ్, ఏఎంసి ఉపాధ్యక్షుడు, వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ నరేష్‌గౌడ్, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, ఎంపిటిసి హరిబాబు, మాజీ సర్పంచ్‌లు కిష్టయ్య, వెంకటేశం, పోచయ్య, బిఆర్ఎస్ నాయకులు నర్సింహ్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శంకర్, బలయ్యయాదవ్, వెంకటేష్‌యాదవ్, సత్యనారాయణగౌడ్, హనుమంతరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో రామారం గ్రామ యువకులు చేరిక

కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

రాయపోల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త : రామారం గ్రామానికి చెందిన 30 మంది యువకులు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదివారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ మెనిఫ్టోను బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాఫీ కొట్టారని అన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో జరగబోయే ఎన్నికల్లో బిజెపి-కాంగ్రెస్ పార్టీలకే పోటి ఉంటుందన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు తప్పేట సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య,మండల అధికార ప్రతినిధి క్రిష్ణాగౌడ్,మండల ప్రదాన కార్యదర్శి మల్లేశం, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

మాట్లాడుతున్న బిజెపి నాయకులు

రాయపోల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో బిజెపి పార్టీ ఎమ్మెల్యేగా రెండో సారి రఘునందన్‌రావు గెలవడం ఖాయమని బిజెపి జిల్లా ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు మంకిడి స్వామి, బిజెపి మండల అధ్యక్షులు మాదాసు వెంకట్‌గౌడ్ అన్నారు. అదివారం రాయపోల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దుబ్బాక ఎమ్మెల్యేపై కొందరూ బీఆర్ఎస్ నాయకులు కావాలని అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ పథకాలను ఎమ్మెల్యే రఘునందన్‌రావు అడ్డుకుంటున్నారని అసత్య ప్రచారాలు చేయడం సరికాదన్నారు. ఎవరూ ఎన్ని కుట్రలు చేసిన రేపు జరగబోయే ఎన్నికల్లో దుబ్బాకలో మరోసారి ఎమ్మెల్యేగా రఘునందన్‌రావు గెలుపొందడం ఖాయమని వారన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు క్రిష్ణాగౌడ్, వెంకట్‌గౌడ్, నర్సింలు బీరయ్య పాల్గొన్నారు.

సిఎం కెసిఆర్ హ్యాట్రిక్ సాధించాలి : సర్పంచ్

జగదేవ్‌పూర్, అక్టోబర్ 15 (ప్రభాతవార్త): సిఎం కెసిఆర్ రానున్న ఎన్నికల్లో విజయం సాధించి మూడవసారి ముఖ్యమంత్రి కావాలని జగదేవ్‌పూర్ మండలం పీర్లపల్లి గ్రామ సర్పంచ్ అంకెళ్ళ యాదవరెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని మదన దుర్గమ్మ ఆలయంలో కెసిఆర్ పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించి లక్ష మెజార్టీతో గెలుపొంది హ్యాట్రిక్ సిఎం కావాలని ముడుపు కట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ళ పాలనలో గజ్వేల్ నియోజకవర్గం 60 ఏళ్ళ అభివృద్ధి సాధించిందని, అటువంటి మహా నాయకుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రి కాగానే మంత్రి హరీష్‌రావు ద్వారా అమ్మవారికి మొక్కు చెళ్ళిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, రషీద్ పాల్గొన్నారు.

కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ముడుపు కడుతున్న యాదవరెడ్డి

శోకసంద్రంలో తీగుల్ గ్రామం

తీగుల్‌లో మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

జగదేవ్‌పూర్, అక్టోబర్ 15 (ప్రభాతవార్త):
మండల పరిధిలోని తీగుల్ గ్రామంలో ఎంగిలి పూల బతుకమ్మ పండుగ ఏర్పాట్లను చేసేందుకు చెరువులోకి వెళ్ళిన ముగ్గురు కార్మికులు ప్రమాదవశాత్తు శనివారం మృతిచెందిన విషయం తెలిసిందే. ఆదివారం గ్రామంలో మృతుల అంత్యక్రియలను నిర్వహించడం జరిగింది. ఒకేరోజు ముగ్గురు మృతితో గ్రామం శోకసంద్రంలో మునిగింది. మృతుల బంధువులు, నాయకులు, ప్రజలు ఒక్కసారిగా రావడంతో అంతిమయాత్ర జనసంద్రంగా మారింది. ఈ ఉదార సంఘటనను చూసిన ప్రతి ఒక్కరు కంటితడిపెట్టారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ప్రతాప్‌రెడ్డి

మృతులకుటుంబాలను ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ. 15 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముగ్గురు పారిశుద్ధ్య కార్మికులు పేద కుటుంబాలకు చెందిన వారు కావడంతో వారి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నామని, వారి కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. పార్టీ తరపున ఒక్కో కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు.

మృతుల కుటుంబాలను ఆదుకుంటాం

-జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

విధి నిర్వహణలో పండుగపూట పారిశుధ్య కార్మికులు మృతిచెందడం బాధాకరమని, వారి కుటుంబాలను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ తెలిపారు. ఎలక్షన్ కోడ్ ఉన్నందున వారికి సహాయం అందించలేక పోతున్నామని, ఎన్నికల అనంతరం ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. మృతుల కుటుంబాలకు ఇల్లు లేనట్లయితే వారికి ఇంటి స్థలంను కల్పించడంతో పాటు కుటుంబంలో అర్హత ఉన్న వారికి ఉద్యోగం కల్పిస్తామని, ఇంటి స్థలం కోసం పరిశీలించాలని గజ్వేల్ ఆర్డీఓకు కలెక్టర్ సూచించారు. తక్షణ సహాయం వెంటనే అందించాలని జగదేవ్‌పూర్ ఎంపిడిఓకు తెలిపారు. తప్పకుండా అందరికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

-డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి

తీగుల్‌లో జరిగిన విషాద సంఘటనను తెలుసుకున్న డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి మృతుల కుటుంబాలను ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లోకి

మునిగడపలో బిఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ కార్యకర్తలు

జగదేవ్‌పూర్, అక్టోబర్ 15 (ప్రభాతవార్త): మండల పరిధిలోని మునిగడప గ్రామానికి చెందిన రెడ్డమైన కిషన్ తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీని వీడి స్థానిక ఉపసర్పంచ్ కుక్కల లావణ్య మల్లేశం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

మేలైన విత్తనాలు వాడండి.. అధిక దిగుబడులు పొందండి

గజ్వేల్ టౌన్, అక్టోబర్ 15 (ప్రభాతవార్త): గజ్వేల్ మండల పరిధిలోని బెజుగామ గ్రామంలో రైతు నాంపల్లి సత్తయ్య వ్యవసాయ క్షేత్రంలో పండించిన పత్తి పంటలో ఆదివారం జననీ సీడ్స్ వారి ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జననీ సీడ్స్ కంపెనీ జోనల్ మేనేజర్ కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ ఆకాష్ బిజి పత్తి విత్తనం దగ్గర కాపుతో పాటు ఒక చెట్టుకు 90 నుండి 100 కాయల వరకు ఉంటాయని, గులాబి రంగు పురుగు తట్టుకుంటుందని అన్నారు. పచ్చదోమ, తెల్ల దోమ కూడా తట్టుకొని మంచి దిగుబడి ఇస్తుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఏరియా మేనేజర్‌లు నీరుడి కనకయ్య, డి.భిక్షపతి, రంజిత్‌కుమార్, ఉగ్గం కోటేశ్వరరావు, వంగూరి వినీత్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ

నర్సాపూర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త: బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పండ్లను, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. ఆదివారం బివిఆర్ఐటి కళాశాల వ్యవస్థాపకులు పద్మభూషణ్ డాక్టర్ బివిరాజు 103వ జయంతి వేడుకలను కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబె,డిజిఎం కాంతారావు, మేనేజర్ బాపిరాజు, అసిస్టెంట్ మేనేజర్, ఏఓ.అశోక్‌రెడ్డి, సురేశ్, అన్ని విభాగాల అధిపతులు డీన్స్‌డాక్టర్ ఏ.జగన్, డాక్టర్ మురళీకృష్ణ, హెచ్ఓడి డాక్టర్ కె.రాయుడు, డాక్టర్ స్టీహెచ్ మధుబాబు, డాక్టర్ కృష్ణారావు, డాక్టర్ సృజనా,డాక్టర్ మృణాళిని,డాక్టర్ వరుణ్,డాక్టర్ పూర్ణ చందర్, డాక్టర్ ఉదయ్, డాక్టర్ నీలాద్రి పాల్గొన్నారు.

గొల్లపల్లిలో శ్రీ మల్లికార్జునస్వామికి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు

నర్సాపూర్, అక్టోబర్ 15.ప్రభాతవార్త: మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలోని శ్రీకేతకీ బ్రమరాంబిక సహిత మల్లికార్జునస్వామి ఆలయంలో ఆదివారం ఆలయ నిర్మాణదాత, బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలను పూజారి హరిప్రసాద్ శర్మ వేద మంత్రోచ్చరణల హర్షధ్వన శ్రీకేతకీ సహిత బ్రమరాంభిక మల్లికార్జున స్వామికి దుగ్ధాభిషేకం, పంచామృతాభిషేకం, నమకం, చమకం,బిల్వ పత్రాలతో ప్రత్యేక పూజలు చేయడంతో పాటు ఆలయ నిర్మాణదాత, నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ దంపతుల అధ్వర్యంలో నైవేధ్యం సమర్పించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్మాణదాత, నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ ఈఆలయం నిర్మించినప్పటి నుండి ఇప్పటి వరకు నిత్య పూజలు,ఆదివారాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ మేరకు ఎల్లప్పుడు ప్రజలనందరిని చల్లంగా చూడాలని ఆ మల్లికార్జున స్వామిని వారు వేడుకున్నారు. పూజలఅనంతరం హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈకార్యక్రమంలోఆలయ పూజారి హరిప్రసాద్‌శర్మ, ఆలయ నిర్మాణ దాత, బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్,భవాని మాత దీక్షా స్వాములు, భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బొడ్మట్‌పల్లిలో అబ్దుల్‌కలాం జయంతి

విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

టేక్మాల్, అక్టోబరు 15, ప్రభాతవార్త: మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలకు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి గ్రామంలో లీడ్ ఇండియా కో-ఆర్డినేటర్ కొటంగారి శంకరయ్య, అబ్దుల్ కలాం యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. బొడ్మట్‌పల్లి విగ్రహానికి హాజరై విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలలు కనండి వాటిని సాకారం చేసుకొండి అంటూ అబ్దుల్‌కలాం చేసిన వ్యాఖ్యలు చిరస్మరణీయమన్నారు. దేశానికి ఆయన చేసిన సేవా కార్యక్రమాలు మరువ లేనివన్నారు. అబ్దుల్‌కలాం అడుగుజాడల్లోననడవాలన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఇందులో గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

అతివేగంతో ప్రయాణం..ఒకరు మృతి

పలువురికి గాయలు

టేక్మాల్, అక్టోబరు 15, ప్రభాతవార్త: 161వ జాతీయ రహదారి మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి గ్రామ శివారులో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి..పలువురికి గాయల పాలై ఆసుప్రతిలో చికిత్స పొందుతున్నారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. హైద్రాబాద్‌లోని షాపూర్(బాలానగర్) చెందిన జంగీర్ నాకుటుంబ తో కలిసి ఎపి25కె 0567 టవేర నెంబర్ గల వాహనంలో పిట్లం వెళ్లున్నం.అతివేగంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో జునైద్(7) మృతి చెందిగా పలువురు గాయాల పాలైన వారందరు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు. సంఘటన స్థలాన్ని అల్లాదుర్గ సిఐ జార్జ్, ఎయస్ఐ దయనంద్‌లతో పోలీసులున్నారు.

మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

ప్రజలకు భరోసా ఇచ్చేది బిఆర్ఎస్ మెనిఫెస్టో

జహీరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త: సిఎం కెసిఆర్ ఆదివారం ప్రకటించిన బిఆర్ఎస్ మెనిఫెస్టో ప్రజలకు భరోసా ఇచ్చేదిగా ఉందని రాష్ట్ర ఐడిసి చైర్మన్ యండి తన్వీర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లు అన్నారు. ఆదివారం పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తన్వీర్, శివకుమార్‌లు మాట్లాడుతూ గతంలో ఏ రాజకీయ పార్టీలు ప్రకటించని విధంగా అన్ని వర్గాల ప్రజల ఆశయాలను నెరవేర్చేలా మెనిఫోస్టోను ప్రకటించారని ఆనందం వ్యక్తం చేశారు. ఆసరా పెన్షన్, రేషన్‌కార్డు దారులకు సన్నబియ్యం, 5 లక్షల కెసిఆర్ రక్షణ భీమా, ప్రతి కుటుంబానికి 4వందలకే గ్యాస్ సిలెండర్, రైతు బంధును పెంచడం, ప్రతి మహిళకు నెలకు 3వేల రూపాయల భృతి, రైతులకు రౌండ్ ద క్లాక్‌గా ఉచిత విద్యుత్ సరఫరా, సంగమేశ్వర ఎత్తిపోతల పథకం ద్వార నియోజకవర్గానికి 1 లక్ష ఎకరాలకు సాగు నీరు తదితర పనులను ప్రజలు అందుకోనున్నారన్నారు. మరో మారు మాణిక్‌రావు ఎమ్మెల్యేగా, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, ఇప్పెపల్లి సొసైటీ చైర్మన్ మచ్చేందర్, మాజీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, ఎస్సి,ఎస్టీ విజిలెన్స్ మానిటరి కమిటి సభ్యులు బంటు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎంపిటిసి కిషన్ రాథోడ్

మాజీ మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న ఎంపిటిసి కిషన్ రాథోడ్

జహీరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త: జహీరాబాద్ శాసన సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్‌ను పార్టీ అధిష్టానం ప్రకటించడం పట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ విడుదల చేసిన జాబితాలో జహీరాబాద్ స్థానం నుంచి చంద్రశేఖర్ పేరుండటం ఆనందంగా ఉందని నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎంపిటిసి...

మొగుడంపల్లి మండలం గౌసాబాద్ ఎంపిటిసి సభ్యులు కిషన్ రాథోడ్ ఆదివారం మాజీ మంత్రి, జహీరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఏ చంద్ర శేఖర్‌రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన కిషన్ రాథోడ్‌ను మాజీ మంత్రి కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

జహీరాబాద్‌లో బిఆర్ఎస్ నాయకుల సంబరాలు

మెనిఫెస్టో విడుదలతో సంబరాలు చేసుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు

జహీరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త: బిఆర్ఎస్ అధినేత, సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదివారం రానున్న శాసన సభ ఎన్నికలను పురస్కరించుకుని ఆదివారం హైద్రాబాద్‌లోని ప్రగతి భవన్‌లో ప్రజలకు ఆశాజనంగా ఉన్న బిఆర్ఎస్ మెనిఫెస్టోను విడుదల చేయడం పట్ల బిఆర్ఎస్ నాయకులు ఆదివారం పట్టణంలో సంబరాలు చేసుకున్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయానికి ఆయా మండలాల నుంచి నాయకులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో చేరుకుని పటాకులు కాలుస్తూ మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో రాష్ట్ర ఐడిసి చైర్మన్ యండి తన్వీర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఆత్మ మకిటి చైర్మన్ పంటారెడ్డి, సొసైటీ చైర్మన్, మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు తట్టు నారాయణ, ఇజ్రాయిల్ బాబి తదితరులు పాల్గొన్నారు.

సంబరాలు చేసుకున్న బిఆర్ఎస్ శ్రేణులు

జోగిపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త: అందోలు నియోజవకర్గం నుంచి బిఆర్ఎస్ టికెట్ మరోసారి చంటి క్రాంతికిరన్‌కు ఇచ్చిన సందర్భంగా జోగిపేటలో పార్టీశ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బిఫారం అందచేసిన అనంతరం జోగిపేట హనుమాన్ చౌరస్తాలో టపాసులుకాల్చి, స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. అందోలులో మరోసారి బిఆర్ఎస్ జెండా ఎగరటం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పి.జైపాల్‌రెడ్డి, డిసిఎంఎస్ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి, రేణుకా ఎల్లమ్మ ఎత్తిపోతల పథకం చైర్మెన్ లింగాగౌడ్, మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య, నాయకులు సార శ్రీధర్, చాపల వెంకటేశం పాల్గొన్నారు.

సంబరాలు చేసుకుంటున్న బిఆర్ఎస్ శ్రేణులు

శరన్నరాత్రి మహోత్సవానికి అంకురార్పణ చేస్తున్న చంద్రశేఖరశర్మ

వైభవంగా శరన్నవరాత్రి మహోత్సవాలకు శ్రీకారం

వర్గల్, అక్టోబర్ 15 (ప్రభాతవార్త): శ్రీవిద్యాధరి క్షేత్రంలో ఆదివారం శరన్నవరాత్ర మహోత్సవాలకు ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా శ్రీ విద్యాధరి అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు, అలంకరణ, చండీ హోమం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కాగా శ్రీ క్షేత్రం పీఠాధిపతి శ్రీ మధుసూదనానంద సరస్వతి స్వామీజీ హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించడంతో పాటు భక్తులనుద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. మొదట గణపతిపూజ, పుణ్యహవాచనము, మహాభిషేకం, దేవీ నవరాత్రుల కలశ స్థాపన, చతుశష్ట్య పచార పూజ, సప్తశతి పారాయణం, మూలమంత్ర హోమం, అగ్ని ప్రతిష్ట తదితర కార్యక్రమాలు జరిగాయి. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు. విద్యాసరస్వతీ అమ్మవారు మొదటిరోజు బాలత్రిపుర సుందరీదేవి అవతారంలో భక్తులకు దివ్యదర్శనం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి, సర్పంచ్ గోపాల్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవారి ప్రతిష్టాపన

కొండపాక, అక్టోబర్ 15, ప్రభాతవార్త : మండల పరిధిలోని దుద్దెడ చైతన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగ ప్రారంభించారు. నవరాత్రుల్లో మొదటి రోజు దుర్గా దేవి విగ్రహాన్ని స్వయంభూ దేవాలయం నుండి ఘనంగా స్వాగతం పలుకుతూ తీసుకువచ్చి మండపంలో ప్రతిష్టించారు. అమ్మ వారి ఉరేగింపులో మహిళలు మంగళ హారతులతో పాటు బాణా సంచాలు కాల్చుతు, బ్యాండు మేళ చప్పుల్లతో ఊరేగింపు నిర్వహించారు. ప్రమోద్ త్రిపాఠి వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్, ఆర్‌బిఎస్ మండల కో అర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరెపల్లి మహదేవ్, మంగోల్ సర్పంచ్ కిరణ్‌కుమార్, సిద్దిపేట ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ నర్రా సంతోష్ యాదవ్, అనంతుల నరేందర్, ఉప సర్పంచ్ గుండెల్లి అంజనేయులు, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ మంచాల చిన్న శ్రీనివాస్, చైతన్య యూత్ అసోసియెషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాలా త్రిపుర సుందరిదేవి అలంకరణలో మహంకాళి అమ్మవారు

మర్కుక్, అక్టోబర్ 15 (ప్రభాతవార్త): దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలకేంద్రం మర్కుక్‌లో గల శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఆదివారం బాలా త్రిపుర సుందరిదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పలువురు అమ్మవారి దీక్ష చేపట్టి నవ రాత్రులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారిని పలువురు భక్తులు దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఓం శ్రీ మాత్రే నమః శ్రీ మాత్రే నమః అంటూ అమ్మవారి కృప ప్రజలందరికీ ఉండాలని, అలాగే త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో సిఎం కెసిఆర్ గజ్వేల్‌లో లక్షకుపైగా ఓట్లమెజార్టీతో గెలుపొంది మూడవసారి ముఖ్యమంత్రి కావాలని అమ్మవారిని కోరుకున్నట్లు తె

ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి బి ఫాంతో నాయకుల సంబరాలు

బిఆర్ఎస్ నాయకుల సంబరాలు

పాపన్నపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త: మెదక్ సిట్టింగ్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి మరోమారు శాసనసభ స్థానం నుంచి బరిలో నిలిచేందుకు బిఆర్ఎస్ అధిష్టానం అవకాశం కల్పిస్తూ ఆదివారం బీఫాం అందచేయడాన్ని పురస్కరించుకుని బిఆర్ఎస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. మండలంలోని ఏడుపాయల ఆలయంలో కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాల ప్రారంభంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు పద్మాదేవేందర్ రెడ్డి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నుంచి బి ఫాం అందుకున్నట్లు తెలుసుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జగన్, ఏడుపాయల ఆలయ కమిటీ చైర్మన్ బాలాగౌడ్, ఏఎంసీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొత్త వెంకటేశంగుప్తా, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు టపాసులు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు.

మూడోసారి ఎమ్మెల్యేకు బిఫాం..సంబరాలు చేసుకున్న నాయకులు

బిఆర్ఎస్ నాయకులు సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

మనూర్, అక్టోబరు 15, ప్రభాతవార్త: ముచ్చటగా మూడోసారి మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఎమ్మెల్యేగా పోటీచేసేందుకు బిఆర్ఎస్ పార్టీ బిఫాంను అందుకున్నారు. సిఎం కెసిఆర్ భూపాల్‌రెడ్డికి ఆదివారం బిఫాం అందచేయడంతో బిఆర్ఎస్ నాయకులు ఆనందోత్సవాలతో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు కొంగరి జయశ్రీ మోహన్‌రెడ్డి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్, సర్పంచ్‌లు శివాజీరావు పాటిల్, సుధాకర్, నర్సింలు, రాము గొండ, మల్లేష్, సిద్దారెడ్డి, రాజు, మననూ, చంద్రకాంత్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ మెనిఫెస్టో విడుదల-సంబరాల్లో నాయకులు

బిఆర్ఎస్ నాయకులతో కలిసి సంబరాలు చేసుకుంటున్న పుష్పనగేష్

రామచంద్రాపురం, అక్టోబరు 15, ప్రభాతవార్త: రానున్న శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని ఆదివారం మధ్యాహ్నం సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ మెనిఫోస్టోను విడుదలచేయడంతోపాటు పటాన్‌చెరు సిట్టింగ్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి బీఫారం అందచేయడంతో రామచంద్రాపురం డివిజన్ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్, భారతీనగర్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు సంబరాలు చేసుకున్నారు.రామచంద్రాపురం డివిజన్ మెయిన్‌రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సూచనలమేరకు నాయకులు టపాసులు కాలుస్తూ మిఠాయిలు తినిపించుకుంటూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షుడు పరమేష్, కుమార్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

రామచంద్రాపురంలో ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష

సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

రామచంద్రాపురం, అక్టోబరు 15, ప్రభాతవార్త: రామచంద్రాపురం డివిజన్‌లో రాయసముద్రం ఎరువు కట్టపోచమ్మ గుడి వద్ద బతుకమ్మ, దసరా పండుగ జరుపుకునే తేదీలను ఖరారు చేసేందుకు డివిజన్ ప్రముఖులు ఆదివారం సమావేశం అయ్యారు. ఈనెల 21వ తేదీన బతుకమ్మ, 23వ తేదీన దసరాపండుగను జరుపుకోవాలని తీర్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేశ్వర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మోహన్‌రెడ్డి, ఆదర్శ్‌రెడ్డి, గ్రంథాలయ డైరెక్టర్ కుమార్ గౌడ్, రామచంద్రారెడ్డి నగర్ కాలనీ అధ్యక్షులు చందు సేటు కార్యదర్శి జగన్నాథ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, నాగయ్య, భాస్కర్, అంజయ్య, అమర్ పాల్గొన్నారు.

బిఆర్ఎస్ గెలుపు ఖాయం

నాగల్‌గిద్ద, అక్టోబరు 15,ప్రభాతవార్త: రాష్ట్రంలో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మండలంలోని కిషన్‌నాయక్, గోపినాయక్ తండాల అధ్యక్షులు విఠల్ జాదవ్‌రాథోడ్, మారుతి అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని ప్రజలకు తేటతెల్లమయిందని, అందుకు ప్రజలు బిఆర్ఎస్‌కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేదన్నారు.

బిఆర్ఎస్ మెనిఫెస్టో విడుదల సందర్భంగా సంబరాలు

మెదక్, అర్బన్, అక్టోబర్15 ప్రభాతవార్త:

బీఆర్ఎస్ మెనిఫెస్టో విడుదల, మెదక్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి బీఫారం అందజేసిన సందర్భంగా మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ ఆధ్వర్యంలో ఆదివారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా వద్ద మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత కేసీఆర్ ప్రభుత్వం తొమ్మిదన్నర సంవత్సరాల్లో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించిందన్నారు. రైతుబంధు, రైతుబీమా, వృద్ధాప్య, ఆసరా ఫించన్లు, మిషన్ భగరీథ, వివిధ ప్రాజెక్టుల నిర్మాణం వల్ల వ్యవసాయంలో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. రాబోయే ఎన్నికల్లో హాట్రిక్ విజయం సాధించి మూడవ సారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. మెదక్‌లో పద్మాదేవేందర్‌రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధిస్తారన్నారు.

సంబరాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

కెసిఆర్ మోసపూరిత వాగ్దానాలను నమ్మొద్దు

మాజీ మంత్రి చంద్రశేఖర్

మాట్లాడుతున్న చంద్రశేఖర్

జహీరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త: చేసిన హామీలను నెరవేర్చని బిఆర్ఎస్ ప్రభుత్వం మరోమారు అధికారంలోకి వచ్చేందుకు మోసపూరిత వాగ్దానాలను సిఎం కెసిఆర్ చేస్తున్నారని, ప్రజలు కేసిఆర్ జూటా వాగ్దానాలను నమ్మొదని మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య సమన్వయ కర్త డాక్టర్ ఏ చంద్రశేఖర్ అన్నారు. వస్తున్నా... మీ కోసం కార్యక్రమంలో భాగంగా ఆదివారం నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని మాడ్గి, ధనసిరి, గౌసాబాద్, ఔరంగనగర్, గుడ్ పల్లిగ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని ఆయా గ్రామాల్లో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో చంద్రశేఖర్ మాట్లాడారు. ఆచరణ సాధ్యం కాని హామీలను కేసిఆర్ చేయడం తగదని, ప్రజలు మరో మారు మోసపోవడానికి సిద్ధంగా లేరన్నారు. పేదల సంక్షేమం కొరకు సోనియా గాంధీ తుక్కుగూడ సభలో 6 గ్యారంటీలను ప్రకటించారని గుర్తు చేశారు. పేదలకు రేషన్ కార్డుల ఇవ్వలేని బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు చేస్తున్న హామీలను ఎలా నెరవేరుస్తారని ప్రశ్నించారు. బిఆర్ఎస్ హయాంలో పేదలు ఆగమై పోయారని విచారం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే చేసిన హామీలను అమలు చేస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో కేవలం సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ ప్రాంతాలకు మాత్రమే నీరు వచ్చాయని, జహీరాబాద్ ప్రాంతానికి సాగునీరు వచ్చాయా అని ప్రశ్నించారు. తనను శాసనసభ మెట్లు ఎక్కిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మక్సూద్, ఎంపిపి గుండారెడ్డి, జడ్పీటిసి నాగిశెట్టి రాథోడ్, నాయకులు ఎంజి రాములు యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, శుక్లవర్ధన్‌రెడ్డి, భాజా మియా, హర్షద్ పటేల్, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

శౌర్య జాగరణ యాత్రలో పాల్గొన్న బిజెపి నేత ఢిల్లీ వసంత్

ఘనంగా శౌర్య జాగరణ యాత్ర

జహీరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త: పట్టణంలో ఆదివారం శౌర్య జాగరణ యాత్రను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీమాణిక్ ప్రభు వీధి నుంచి భవానిమాత ఆలయం వరకు విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఎక్కేలి శాఖ ఆధ్వర్యంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేస్తూ యాత్రను నిర్వహించారు. ఝరాసంగం మండలంలోని బర్దీపూర్ దత్త గిరి ఆశ్రమ పీఠాధిపతి సిద్దేశ్వర ఆనందగిరిమహారాజ్, న్యాల్‌కల్ మండలంలోని న్యామతాబాద్ విశ్వనంద గిరి మహారాజ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై యాత్రను పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. వైదిక పాఠశాల విద్యార్థులు వేదమంత్రోచ్చరణల మధ్య యాత్ర వైభవంగా కొనసాగింది. కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేత ఢిల్లీ వసంత్ మాట్లాడుతూ దేశ సంస్కృతీ సాంప్రయాదాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సాయిరెడ్డి విఠల్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, మల్లికార్జున్ పాటిల్, చింతల్‌ఘట్ సుధీర్‌కుమార్, సురేష్ పూరి, నరేష్ పాటిల్, పూల సంతోష్, అశోక్ పాటిల్, బక్కయ్య గుప్త తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నాయకుల సంబరాలు

ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దశంకరంపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త: ఆదివారం బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్దశంకరంపేటలో బీఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఎంపీపీ జంగం శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళి పంతులు, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బాధితుడిని పరామర్శించిన సునీతారెడ్డి

నర్సాపూర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త: యువ నాయకులు చింతకుంట శ్రీకాంత్ సోదరుడు గత వారం జిన్నారం మండలం బొల్లారం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కుడిచేయి విరిగింది.విషయం తెలుసుకున్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి ఆదివారం నర్సాపూర్‌లోని వారి గృహానికి వెళ్లి గాయపడిన బాధితుడిని పరామర్శించింది. ఈ సందర్భంగా అన్ని విషయాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ సహిమొద్దీన్, నాయకులు చింతకుంట నాగేశ్, నాయకులు సత్యం గౌడ్, సూరారం నర్సింలు, తొంట వెంకటేశ్, చౌటి బాల్‌రాజు, సుబ్రమణ్యం, 8వ వార్డు కౌన్సిలర్ పంబళ్ల రాంచందర్, కుమ్మరి నాగేశ్, శ్రీనివాస్‌రెడ్డి, కాజిపేట సుధాకర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, మద్దూర్ ఆశోక్, పాంబండ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి వెంకటేశ్, పొట్టి ఇంద్రశేఖర్ రెడ్డి,నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

అయ్యప్ప స్వాముల పూజలో పాల్గొన్న రాజిరెడ్డి

వెల్దుర్తి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

మండల పరిధిలోని బస్వాపూర్ వద్ద వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం అయ్యప్ప స్వామి భక్తులు ఇరుముడిని ధరించారు. గత 40 రోజుల నుండి మాల ధరించి కఠోర దీక్షలో ఉన్న స్వాములు ఇరుముడితో శబరిమలై బయలుదేరారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అయ్యప్ప స్వాముల పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్ప స్వామి మాలాధారణతో మనస్సు ప్రశాంతంగా ఉంటుందని, శబరిమలే వెళ్లే స్వాములు క్షేమంగా వెళ్లి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

టీడీపీ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న రమణారావు

బిసిలకు మొండిచేయి చూపుతున్న బిఆర్ఎస్

-టీడీపీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రమణారావు

వెల్దుర్తి, అక్టోబర్ 15 ప్రభాతవార్త: బీఆర్ఎస్ పార్టీ బీసీలకు సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడం శోచనీయమని టీడీపీ నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రమణారావు అన్నారు. ఆదివారం వెల్దుర్తిలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో టీడీపీ కార్యాకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ ప్రస్తుతం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులుగా కాసాని జ్ఞానేశ్వర్ ఉన్నారని, గతంలో నర్సాపూర్ నియోజకవర్గంలో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీసీలను చిన్నచూపు చూస్తుందని, సేవా కార్యక్రమాలు చేసిన వారిని మరిచి ఉన్నత వర్గాల వారికే టికెట్‌లు పంచుతున్నారన్నారు.బీఆర్ఎస్ హామీలతో ప్రజలను మోసం చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుట్టి రాజు, సీనియర్ నాయకులు అష్రఫ్, సాయిబాబా, రామస్వామి, వివిధ గ్రామాల్లోని టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా దుర్గాదేవికి పూజలు

వెల్దుర్తి, అక్టోబర్ 15 ప్రభాతవార్త: మండల కేంద్రంలో దుర్గా భవాని భక్తులు ఆదివారం శ్రీవెంకటేశ్వర ఆలయంలో దుర్గాభవాని మాతను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా వేద పండితుల చేత పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులను తీర్చుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా కుమ్మరి నాగేశ్

నూతన కార్యవకర్గం

నర్సాపూర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త: కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండల కార్యవర్గాన్ని నియోజకవర్గ కన్వీనర్ కుమ్మరి సురేందర్, పట్టణ అధ్యక్షుడు కుమ్మరి రమేశ్ సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా కుమ్మరి నాగేశ్, నర్సాపూర్‌ను ఎన్నుకోగా గౌరవ అధ్యక్షుడిగా కుమ్మరి ఆంజనేయులు పెద్దచింతకుంట, ఉపాధ్యక్షులుగా కుమ్మరి బోయయ్య రుస్తుంపేట్, కుమ్మరి మహేశ్ ఆవంచ, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి జ్ఞానేశ్వర్ నర్సాపూర్, కోశాధికారిగా కుమ్మరి గణేశ్ చిప్పల్‌తుర్తి, ప్రచార కార్యదర్శులుగా కుమ్మరి రమేశ్ జక్కపల్లి,,కుమ్మరి వెంకటేశ్ రుస్తుంపేట్,కార్యదర్శులుగా కుమ్మరి రాజు, రుస్తుంపేట్, కుమ్మరి ఆంజనేయులు లింగాపూర్, కుమ్మరి శ్రీరాము కాజిపేట్,సహాయ కార్యదర్శులుగా కుమ్మరి మహేశ్ బ్రాహ్మణపల్లి,కుమ్మరి విష్ణు చిప్పల్‌తుర్తి, కుమ్మరి రాజు పెద్దచింతకుంట, కుమ్మరి లక్ష్మణ్ చిన్నచింతకుంటలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కుమ్మరి నాగేశ్ మాట్లాడుతూ కుమ్మరి కులస్తుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

నేడు జోగిపేటలో బిఆర్ఎస్ నియోజకవర్గ సమావేశం

జోగిపేట, అక్టోబర్ 15, ప్రభాతవార్త:

సోమవారం జోగిపేటలోని శ్రీరామ ఫంక్షన్‌హాలులో అందోలు నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు జోగిపేట మున్సిపల్ చైర్మెన్ గూడెం మల్లయ్య తెలిపారు. ముందుగా హౌసింగ్‌బోర్డులో ఏర్పాటు చేస్తున్న పార్టీ కార్యాలయం ప్రారంభించిన అనంతరం జోగిపేటలోని హనుమాన్ చౌరాస్తాలో పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం శ్రీరామ ఫంక్షన్‌హాలులో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశానికి అందోలు శాసనసభ్యులు చంటి క్రాంతికిరన్ హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

శ్రీమంగళగౌరీగా నల్లపోచమ్మ దర్శనం

మనూర్, అక్టోబరు 15, ప్రభాతవార్త: మండలంలోని బోరంగ గ్రామంలో కొలువున్న నల్లపోచమ్మతల్లి శ్రీదేవి నవరాత్రులను పురస్కరించుకుని మొదటి రోజైన ఆదివారం అమ్మవారిని శ్రీమంగళగౌరీదేవిగా అలంకరించి నవరాత్రులను ప్రారంభించారు. ఆదివారం ఉదయం ప్రాతఃకాల శేషముగా అభిషేకం నిర్వహించి శ్రీమంగళగౌరిగా అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్‌స్వామి, అర్చకులు నాగయ్యస్వామి, సిద్దుస్వామి, శేఖంస్వామి, శ్రీకాంత్‌రెడ్డి స్వామిలు భక్తులతో వేద మంత్రాలు వల్లిస్తూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి నారాయణఖేడ్ డిపో మేనేజరర్ మల్లేషయ్య, పిఆర్ఓ పాండు, కార్గో ఇంచార్జి సంతోష్‌కుమార్ చేరుకుని అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఘనంగా అమ్మవారి శోభాయాత్రలు

పాపన్నపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త: దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మొదటి రోజైన ఆదివారం అమ్మవారికి ప్రతిష్టించుకునేందుకు అమ్మవారి విగ్రహాలను ఆయా గ్రామాల్లో ఊరేగింపుగా ఆలయాలకు, గ్రామ ప్రధాన కూడళ్లకు తరలించారు. ఆయా గ్రామాల్లో అమ్మవారి విగ్రహాలను అందంగా అలంకరించి వాహనాల్లో ప్రతిష్టించుకుని భజనలు, కోలాటాలు ఆడుతూ అమ్మవారికి ఊరేగింపుగా తీసుకుపోవడంతో గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.పాపన్నపేటతోపాటు మండలంలోని లక్ష్మీనగర్, యూసుఫ్‌పేట, మల్లంపేట, చికోడ్, కొంపల్లి తదితర గ్రామాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఆదివారం ఘనంగా ప్రారంభించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటి బాధ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సదాశివపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త: ఈ నెల 16వ తారీఖున సదాశివపేట పట్టణంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సదాశివపేటలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో అత్యవసరంగా మరమ్మత్తులు చేయాల్సి ఉన్నందున ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, అందుకు వినియోగదారులు విద్యుత్ అధికారులకు తమ వంతు సహకరించాని సూచించారు.

ఘనంగా ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

బిజెపి నేత పులిమామిడి రాజును సన్మానిస్తున్న అర్చకులు

సదాశివపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ఆదివారం మండల పరిధిలోని ఈశ్వరపురంలో నెలకొన్న శ్రీదుర్గామాత ఆలయంలో ఘనంగా ప్రారంభించారు. అర్చకులు అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు. దేవి నవరాత్రి ఉత్సవాలను పురష్కరించుకుని బిజెపినేత, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ పులిమామిడి రాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పులిమామిడి రాజుకు ఆశీర్వ చనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు. కార్యక్రమంలో బీజే వైఎం జిల్లా అధ్యక్షులు పవన్, బిజెపి నాయకులు రాంచందర్ మండల ఉపా ధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి సత్యనారాయణ, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ మల్లికార్జున్, బూత్ అధ్యక్షులు నర్సింహా, జగన్, అనంత సాగర్ ఎంపిటిసి రేణుక ప్రభాకర్, శ్రీనివాస్, తిర్మల్, బస్వరాజ్, సాయి, అరవింద్, మాణిక్యం, పిఎంఆర్ యువసేన అధ్యక్షులు హరీష్, అంజి, నందు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

మోర్గి చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

నాగల్‌గిద్ద, అక్టోబరు 15, ప్రభాతవార్త: మండల పరిధిలోని మోర్గి చెక్ పోస్టు వద్ద వాహనాల తనిఖీ ముమ్మరంగా కొనసాగుతోంది. ఎస్ఐ సిద్ది రాములు పర్యవేక్షణలో వాహనాలను తనిఖీ కొనసాగుతోంది. రాష్ట్ర సరిహద్దు అయిన మోర్గి చెక్‌పోస్టు వద్ద ప్రతి వాహనాన్ని పోలీసులు తనిఖీ చేస్తున్నారు. ఆదివారం నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్‌రెడ్డి, నాగల్‌గిద్ద ఎస్ఐ సిద్దిరాములులు వాహనాలను తనిఖీచేశారు. ఈ సందర్భంగా మండలంలోని ముక్తాపూర్‌లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.

తడ్కల్‌లో బిఆర్ఎస్ నాయకుల సంబరాలు

సంబరాలు చేసుకుంటున్న బిఆర్ఎస్ నేతలు

కంగ్టి, అక్టోబరు 15, ప్రభాతవార్త: నారాయణఖేడ్ శాసనసభ స్థానం నుంచి మూడోసారి సిట్టింగ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డికి పోటీ చేసేందుకు సిఎం కెసిఆర్ బిఫాం అందచేయడం, బిఆర్ఎస్ మెనిఫెస్టోను ప్రకటించడం పట్ల నాయకులు ఆదివారం సంబరాలు చేసుకున్నారు. తడ్కల్‌లో సర్పంచ్ గడ్డపు మనోహర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఆంజనేయుల ఆధ్వర్యంలో నాయకులు పటాకులుకాలుస్తూ, మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. మూడవ మారు భూపాల్‌రెడ్డిని శాసనసభ తలుపులు తట్టేలా చేస్తామని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సదాశివపేటలో...

సదాశివపేట, అక్టోబరు 15, ప్రభాతవార్త: ఆదివారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో బిఆర్ఎస్ మెనిఫోస్టోను విడుదల చేయడం, సంగారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు బి ఫాం అందచేయడం ఆనందంగా ఉందని, మెనిఫోస్టో పేదల బతుకులు బాగుపడేలా ఉందని బిఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తంచేశారు.నాయకులు పటాకులు కాలుస్తూ, స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు. పట్టణంలోఇ ప్రధాన కూడళ్లలో బిఆర్ఎస్‌కు అనుకూలంగా నినాదాలుచేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ ఆధ్వర్యంలో సాగిన సంబరాల్లో బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సంబరాలు చేసుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు

అమీన్‌పూర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

అమీన్‌పూర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని నవ్య కాలనీ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ పటాన్‌చెరు ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు. అనంతరం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ శశిధర్‌రెడ్డి నూతనంగా పాడించిన పాటను ఆవిష్కరించారు. కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున హాజరయ్యారు. కార్యాలయం ఏర్పాటు చేసినందుకు అమీన్‌పూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కాట శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మరో 45 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, అధికారం చేపట్టిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. ప్రతి కార్యకర్త ఆరు గ్యారెంటీ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కాగా శ్రీనివ